www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

ప్రతి కుటుంబానికి భరోసా..

- ప్రతి ఇంటికి ఆర్థిక రక్షణే ఇందిరమ్మ బీమా లక్ష్యం
- 46వ డివిజన్‌లో రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై విస్తృత ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి కరపత్రాల పంపిణీ..



హైదరాబాద్ సంపుటి: 05 సంచిక: 295 సోమవారం 23-11-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు: 05 వెల : 5

ప్రజల బాగు కోసమే పోలీసుల

ప్రగతి బాటలు..!

- యువతలో ఆరోగ్య దృఢత్వానికి 2కే రన్.. ఆదివాసీలతో ముఖాముఖి
- పస్రాలో మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించిన ములుగు ఎస్పీ కేకన్
- ప్రజలు బాగుంటేనే సమాజ శ్రేయస్సు..
- అభివృద్ధికి పోలీసులతో కలిసి రావాలి

ఏటూరునాగారం క్రైం, భద్రాద్రి న్యూస్:

ప్రజల ఆరోగ్యం, యువతలో చైతన్యం,గిరిజన గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ములుగు జిల్లా పోలీసులు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ కేకన్ సూచనలతో పస్రా పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్, ఆదివాసీలతో ముఖాముఖి, మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.పోలీసుల పిలుపునకు యువతీ యువకులు,ఆదివాసీ ప్రజలు, వివిధ వర్గాల ప్రజలు స్పందించడం విశేషం.

యువత ఆరోగ్యానికి 2కే రన్

యువతలో శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు పస్రా పోలీస్ చెక్‌పోస్ట్ నుంచి మొట్లగూడెం వరకు 2కే రన్ నిర్వహించారు. పస్రా సీఐ దయాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పస్రా, తాడ్వాయి, మేడారం ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.యువత ఉత్సాహంగా పరుగులో పాల్గొని పోలీసులతో కలిసి ఆరోగ్య సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

ఆదివాసీల సమస్యలు తెలుసుకున్న పోలీసులు...

పస్రా సీఐ దయాకర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు పస్రా, టప్పమంచ,మొట్లగూడెం ప్రాంతాలను సందర్శించి గొత్తికోయ ఆదివాసీలతో మాట్లాడారు. వారి జీవన పరిస్థితులు, ఆరోగ్యం, తాగునీటి సౌకర్యాలు, పిల్లల చదువులు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అడవుల్లో నివసిస్తున్న తమ సమస్యలను పట్టించుకునే వారు లేరని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన సీఐ వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.





ముదిరాజ్ బజార్‌లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన భద్రాచలం

సబ్ డివిజన్ పోలీసులు

సరైన పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు గుర్తింపు

నంబర్ ప్లేట్లు లేని 15 వాహనాలు స్వాధీనం

భద్రాచలం టౌన్ భద్రాద్రి న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముదిరాజ్ బజార్ ప్రాంతంలో భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ బజార్ ప్రాంతంలోని మొత్తం 128 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన వాహన పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను గుర్తించారు. అదేవిధంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 15 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా మిగతా 5లో..

కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో

సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

- 94 మంది రోగులకు వైద్య పరీక్షలు..
- కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ నిపుణుల సేవలు

కారేపల్లి, నవంబర్ 10 (భద్రాద్రి న్యూస్):

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 22 (భద్రాద్రి న్యూస్): సింగరేణి ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో ఆదివారం మిగతా 3లో..



V

పద్మశాలీల ఐక్యతే మన బలం..!

- అన్ని రంగాల్లో సత్తా చాటుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- కార్తీక వన సమారాధనలో పలువురు వక్తల పిలుపు..
- ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా వేడుకలు

లక్ష్మీదేవిపల్లి ,నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్) :-

పద్మశాలి కుల బాంధవులందరూ ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో తమదైన ప్రతిభను చాటుకోవడంతో పాటు సమాజ అభివృద్ధిలోనూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత ఎదుగుదలతోపాటు సామూహిక ప్రగతికి ప్రాధాన్యమివ్వాలని, పరస్పర సహకారం, ఐక్యత, సేవాభావమే సమాజానికి మిగతా 2లో..



ప్రతి కుటుంబానికి భరోసా..

- **ప్రతి ఇంటికి ఆర్థిక రక్షణే ఇందిరమ్మ బీమా లక్ష్యం**
- **46వ డివిజన్‌లో రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై విస్తృత ప్రచారం**
- **ఇంటింటికీ వెళ్లి కరపత్రాల పంపిణీ..**
- **అర్హులైన వారు డిసెంబర్ 4 నుంచి 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ పిలుపు**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్):-

ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై 46వ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, యువ నాయకుడు తుమ్మల యుగంధర్ సూచనలతో మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పథకం వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు, ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం అందేలా కృషి చేస్తామని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. 46వ డివిజన్‌కు సంబంధించిన దరఖాస్తులను డిసెంబర్ 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కోసం దరఖాస్తుదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు షేక్ రజ్జి, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, ఎమ్మే రామకృష్ణ, చల్లా రమేష్, కన్నం రమేష్, గోనెల రవిశంకర్, మస్తాన్, షేక్ జానీ, చల్లా సైదులు, సద్దాం, కర్రె వినోద్, రాజపుత్ర హనుమాన్ సింగ్, కొక్కిరేణి వెంకటేశ్వర్లు, ఎరుకల ఆనంద్, పూజరి రాజు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు...

- **జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్**
- **పరిపాలనా అవసరాల దృష్ట్యా ప్రజావాణి రద్దు**
- **ప్రజలు తమ దరఖాస్తులను కౌంటర్లలో సమర్పించవచ్చు**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ -22 (భద్రాద్రి న్యూస్):-

పరిపాలనా అవసరాల దృష్ట్యా నేడు (నవంబర్ 23న) సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నవంబర్ 23న ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని, ఆ రోజు జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో అందుబాటులో ఉండరని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో సమర్పించవచ్చని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



పద్మశాలీల ఐక్యతే మన బలం..!

మొదటిపేజీ తరువాయి

అసలైన బలమని పేర్కొన్నారు. లక్ష్మీదేవిపల్లిలోని మామిడి తోటలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన సమారాధన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో జరిగిన ఈ వేడుకలకు పద్మశాలి కుటుంబీకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉరుకుల పరుగుల నిత్యజీవితంలో తీరిక చేసుకుని కుల బాంధవులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఆత్మీయ పలకరింపులు, పరస్పర యోగక్షేమాల విచారణతో బంధుత్వాలు, అనుబంధాలు మరోసారి వెల్లివిరిశాయి.

ఐక్యతతోనే అభ్యున్నతి

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. పద్మశాలి సమాజంలో అపారమైన ప్రతిభ, కష్టపడే తత్వం, నైపుణ్యాలు ఉన్నాయని, వాటిని సరైన దిశలో వినియోగించుకుని అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలతో పాటు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో స్థిరపడేలా సంఘం పెద్దలు మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. ఒకరి విజయాన్ని మరొకరు అభినందిస్తూ, అవసరమైనప్పుడు పరస్పరం అండగా నిలిచే సంస్కృతిని పెంపొందించుకోవాలన్నారు.

కులవృత్తికి పూర్వవైభవం.. యువతకు చేయూత

తరతరాలుగా వస్తున్న పద్మశాలీల కులవృత్తికి పూర్వవైభవం తీసుకురావడంతోపాటు ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. చేనేత రంగంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు సంఘటితంగా కృషి చేయాలని, వృత్తిదారులకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతికి చేయూతనివ్వాలని, ప్రతిభావంతులైన పేద విద్యార్థుల ఉన్నత చదువులకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, మహిళలకు సముచిత గుర్తింపు కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఆటపాటలతో చిన్నారుల సందడి

వన సమారాధనలో చిన్నారులు ఆటపాటలతో సందడి చేసి అందరినీ అలరించారు. వివిధ వినోద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా గడుపుతూ తమ అనుబంధాలను పంచుకున్నారు. అనంతరం నిర్వహించిన సహపంక్తి భోజనాల్లో పద్మశాలి కుటుంబీకులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి గడపడంతో వేడుకలకు మరింత ప్రత్యేకత చేకూరింది.





నిర్వాహకుల సేవలకు అభినందనలు

కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంఘం కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లు, సమన్వయం, సేవలను పలువురు అభినందించారు. కుల బాంధవులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఐక్యతను చాటేలా వన సమారాధన నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా సమాజంలో పరస్పర సహకారం, ఆత్మీయత, సామాజిక బాధ్యతను పెంపొందించే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు ఆముదాల వెంకట నరసయ్య, మోత్కూరి ధర్మారావు, కనుకుంట్ల కుమార్, గౌరవ సలహాదారులు పుట్టా శంకరయ్య, అధ్యక్షుడు వేముల ప్రసాద్ బాబు, కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, సహాయ కార్యదర్శి మాదాసి మాధవరావు, కోశాధికారి కేదాసి నవీన్, కార్యవర్గ సభ్యులు వేముల మధుకర్, సామంతుల నరేష్, మాటేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.









డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం



- **ఈ నెల 23న వైరాలో స్వేరోస్ ఐక్యత సంగమం, ప్రతిజ్ఞ దివాస్**
- **విద్య, సమానత్వం, సామాజిక న్యాయం ఆశయాలకు సంఘీభావంగా పెద్ద ఎత్తున తరలిరావాలని నిర్వాహకుల పిలుపు**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్):

సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఈ నెల 23వ తేదీన వైరాలో నిర్వహించనున్న స్వేరోస్ ఐక్యత సంగమం, ప్రతిజ్ఞ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

వైరా నియోజకవర్గ కేంద్రంలోని కామిశెట్టి కళ్యాణ మండపంలో స్వేరోస్, భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్వేరోస్ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాస్వామ్యవాదులు, సామాజిక చైతన్యవాదులందరూ హాజరై ఐక్యతను చాటాలని హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

ఒక వ్యక్తి జన్మదినం కేవలం వేడుక మాత్రమే కాదని, ఆయన ప్రయాణాన్ని, ఆశయాలను, సమాజానికి అందించిన స్ఫూర్తిని గుర్తుచేసుకునే ప్రత్యేక సందర్భమని నిర్వాహకులు పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమనే నమ్మకంతో తన ఆలోచనలను ఆచరణలో చూపిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సేవలు, కృషి ఎందరికో మార్గదర్శకమని కొనియాడారు. విద్య, సామాజిక చైతన్యం, సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం వంటి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ ఐక్యత సంగమం వేదికగా ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ఆశయాలకు అండగా, ఆలోచనలకు తోడుగా మనమంతా ఐక్యంగా నిలిచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ఉదయ్ స్వేరో, పృథ్వి స్వేరో, శ్రీనాథ్ స్వేరో, మహేష్ స్వేరో, బి.వి. స్వేరో, ప్రవీణ్ స్వేరో, శ్రీకాంత్ స్వేరో, వీరబాబు స్వేరో, వీరన్న స్వేరో తదితరులు పిలుపునిచ్చారు.

అటవీ పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన చెలమల శ్రీనివాసరావుకు ఘన నివాళి

- **స్మృతివనంలో నాలుగో వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన అటవీ అధికారులు, సిబ్బంది**
- **ఆయన త్యాగం, విధి పట్ల అంకితభావం అటవీ సిబ్బందికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం : జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్):

అటవీ సంపద, మొక్కల పెంపకాన్ని పరిరక్షించే క్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన దివంగత అటవీ అధికారి చెలమల శ్రీనివాసరావు నాలుగో వర్ధంతి సందర్భంగా ఆదివారం చంద్రు గొండ అటవీ రేంజ్ పరిధిలోని స్మృతివనంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు.

2022 నవంబర్ 22న ఇదే ప్రాంతంలో అటవీ ప్లాంటేషన్ పరిరక్షణ విధుల్లో ఉన్న శ్రీనివాసరావుపై దాడి జరగడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారని జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ గుర్తుచేశారు. అటవీ సంరక్షణ కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం, విధుల పట్ల చూపిన అంకితభావం అటవీ శాఖ సిబ్బందికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శ్రీనివాసరావు విధులు నిర్వహించిన అటవీ ప్రాంతాల్లో నేటికీ అధికారులు, సిబ్బంది అదే బాధ్యత, అంకితభావంతో విధులు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆయన కృషితో పరిరక్షించబడిన అటవీ ప్రాంతాలు, మొక్కలను కాపాడటం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అటవీ ప్రాంతాలకు ముప్పు వాటిల్లినప్పుడు తక్షణమే స్పందించడం, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బందికి అండగా నిలవడం, అటవీ పరిసర గ్రామాల ప్రజలతో సమన్వయం చేసుకుంటూ అటవీ సంపదను సంరక్షించడం ద్వారా ఆయన త్యాగానికి నిజమైన నివాళి అర్పించగలమని అన్నారు.

భవిష్యత్ తరాలకు పచ్చని అడవులను అందించడమే శ్రీనివాసరావుకు అందించే అత్యుత్తమ నివాళి అని జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో స్మృతివనాన్ని సందర్శించే యువ అధికారులు, విద్యార్థులు పచ్చని అడవులను చూసి ఆయన చేసిన త్యాగాన్ని గుర్తుచేసుకునేలా అటవీ సంరక్షణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.





కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

మొదటిపేజీ తరువాయి

సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించారు. కిమ్స్ హాస్పిటల్, ఖమ్మం వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాలకు చెందిన వైద్యులు సేవలందించారు.సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు, సీఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అడిషనల్ సీఎంఓ శ్రీమతి ఎం. ఉష మాట్లాడుతూ..సింగరేణి సంస్థ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తోందన్నారు. హైదరాబాద్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఆయా ఆసుపత్రుల వైద్య నిపుణుల సేవలను సింగరేణి ప్రధాన ఆసుపత్రుల్లోనే అందిస్తున్నామని తెలిపారు. ప్రతి రెండో ఆదివారం సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 94 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా కార్డియాలజీలో 31 మంది, న్యూరాలజీలో 39 మంది, నెఫ్రాలజీలో 5 మంది, యూరాలజీలో 19 మంది వైద్య సేవలు పొందారు.





అడిషనల్ సీఎంఓ శ్రీమతి ఎం. ఉష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో హెల్త్ ఆఫీసర్ శ్రీమతి డి. లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



సృజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

- **రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్):-

ఖమ్మం నగరంలోని పాత ఎల్ఐసీ కార్యాలయ రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన సృజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఆయన రిబ్బన్ కట్ చేసి వైద్య సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, వైద్యులు పీఎన్‌వీఎస్ ప్రసాద్, డాక్టర్ శశాంక, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ జయసూర్య, సృజన్ హాస్పిటల్ యాజమాన్య సభ్యులు, వారి బంధుమిత్రులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన వనమా రాఘవేంద్రరావు

కొత్తగూడెం, నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్):

పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామానికి చెందిన వనమా కుటుంబ ఆప్తురాలు వంగ గిరిజ సోదరుడు వంగ దాము కుమారుడి వివాహ వేడుకకు వనమా రాఘవేంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆప్యాయంగా ఆశీర్వదించి, వారి నూతన వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆనందం, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.





పాత పాల్వంచ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా తులసీదామోదర కల్యాణం

- **కల్యాణ పూజల్లో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు, విమలాదేవి దంపతులు.. ఘన సన్మానం**

పాల్వంచ, నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్):

పాత పాల్వంచలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం రాత్రి తులసీదామోదర కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా కార్తీక మాసంలో నిర్వహించే ఈ పవిత్ర వేడుకలో వందలాది మంది మహిళలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు తులసీదామోదర కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి ధరణిప్రగడ విజయలక్ష్మి సమక్షంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొత్వాల దంపతులకు ఘన సన్మానం

కల్యాణోత్సవంలో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు, కొత్వాల విమలాదేవి దంపతులను దేవాలయ నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ ధరణిప్రగడ విజయలక్ష్మి, విజయ గోపాల్ దంపతులు, కిలారి సుజాత, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



ఆగ్రిగోల్డ్ బాధితులకు కీలక గమనిక..

నవంబర్ 25 నుంచి బాండ్ల ధృవీకరణ

- **హేమచంద్రపురం జిల్లా ఆర్‌మ్‌డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు**
- **మండలాల వారీగా తేదీల కేటాయింపు.. అసలు బాండ్లు అప్పగించాల్సిన అవసరం లేదని ఎస్పీ రోహిత్ రాజు స్పష్టీకరణ**

కొత్తగూడెం, నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్):

ఆగ్రిగోల్డ్ డిపాజిటర్లు, బాధితులకు ఉపశమనం కల్పించి న్యాయం జరిగేలా చూడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాండ్ల ధృవీకరణ, వివరాల నమోదు ప్రక్రియ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పరిధిలో ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం హేమచంద్రపురంలోని జిల్లా ఆర్‌మ్‌డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక ధృవీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు.

డిపాజిటర్లు, బాధితులు, ఏజెంట్ల వద్ద ఉన్న అసలు ఆగ్రిగోల్డ్ బాండ్లు, నగదు రసీదులను పరిశీలించి వివరాలను నమోదు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో కొత్తగూడెం కేంద్రం కూడా అందుబాటులోకి రానుంది. ఈ కేంద్రం నవంబర్ 25 నుంచి బాధితులకు సేవలు అందించనుంది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఆగ్రిగోల్డ్ బాధితుల ధృవీకరణ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిపాజిటర్లు, బాధితులు, ఏజెంట్లు తమకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం కేంద్రానికి హాజరై అవసరమైన పత్రాలతో నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ధృవీకరణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్రాలన్నింటినీ ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.

అసలు బాండ్లను అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదు

అసలు ఆగ్రిగోల్డ్ బాండ్లు, నగదు రసీదులను ధృవీకరణ కోసం మాత్రమే చూపించాలని, వాటిని అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. బాండ్ల కలర్ జిరాక్స్ కాపీలపై సంబంధిత డిపాజిటర్, నామినీ లేదా చట్టబద్ధ వారసుడు సంతకం చేసి సమర్పించాలని, బాండ్ నంబర్ సహా అన్ని వివరాలు స్పష్టంగా కనిపించేలా కాపీలు తీసుకురావాలని తెలిపారు. ఈ ప్రక్రియపై ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారులకు సహకరించాలని కోరారు.

ధృవీకరణ కేంద్రం వివరాలు
కేంద్రం పేరు: కొత్తగూడెం
చిరునామా: జిల్లా ఆర్‌మ్‌డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్, హేమచంద్రపురం, కొత్తగూడెం
పరిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం
కేంద్రం ఇన్‌చార్జ్: ఎ. రామకాంత్, IOP, CCS, BKGD
సంప్రదించాల్సిన ఫోన్: 8712682128, పోలీస్ కంట్రోల్ రూమ్

ధృవీకరణకు అవసరమైన పత్రాలు
డిపాజిటర్ జీవించి ఉన్నట్లయితే:
అసలు ఆగ్రిగోల్డ్ బాండ్ / నగదు రసీదు.
బాండ్ కలర్ జిరాక్స్‌పై స్వీయ ధృవీకరణ సంతకం.
ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డు, పాన్ కార్డు జిరాక్స్.
బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ (పేరు, ఖాతా నంబర్, IFSC స్పష్టంగా ఉండాలి).
తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటో.

* డిపాజిటర్ మొబైల్ నంబర్, బ్యాంకుకు లింక్ అయిన మొబైల్ నంబర్.
ఏజెంట్ పేరు, మొబైల్ నంబర్ (తెలిస్తే).
డిపాజిటర్ మరణించి, నామినీ జీవించి ఉంటే:
అసలు బాండ్, సంతకం చేసిన కలర్ జిరాక్స్.
డిపాజిటర్ మరణ ధృవీకరణ పత్రం జిరాక్స్.
నామినీ ఆధార్, పాన్ జిరాక్స్.
రేషన్ కార్డు లేదా కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం.
నామినీ బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్.
తాజా ఫోటో, బ్యాంకుకు లింక్ అయిన మొబైల్ నంబర్.
ఏజెంట్ వివరాలు (తెలిస్తే).
డిపాజిటర్, నామినీ ఇద్దరూ మరణించి ఉంటే:
అసలు బాండ్, చట్టబద్ధ వారసుడు / కుటుంబ సభ్యుడు సంతకం చేసిన కలర్ జిరాక్స్.
డిపాజిటర్, నామినీ మరణ ధృవీకరణ పత్రాలు.
చట్టబద్ధ వారసుని ఆధార్, పాన్ కార్డులు.
రేషన్ కార్డు / కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం.
వారసుని బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్.
తాజా ఫోటో, బ్యాంకుకు లింక్ అయిన మొబైల్ నంబర్.
ఏజెంట్ వివరాలు (తెలిస్తే).
డిపాజిటర్ స్వయంగా హాజరుకాలేని సందర్భంలో:
డిపాజిటర్ అసలు బాండ్, సంతకం చేసిన కలర్ జిరాక్స్.
ఆధార్, పాన్, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో.
హాజరయ్యే కుటుంబ సభ్యుని ఆధార్ / గుర్తింపు కార్డు.
కుటుంబ సంబంధాన్ని నిరూపించే పత్రాలు.
డిపాజిటర్ నుంచి జారీ చేసిన అధికార పత్రం (Authorization Letter).
డిపాజిటర్ మొబైల్ నంబర్.
ఏజెంట్ల ద్వారా బాండ్ల సమర్పణ:
ప్రతి అసలు బాండ్‌ను పరిశీలనకు చూపించి కలర్ జిరాక్స్ సమర్పించాలి.
బాండ్ గుర్తింపు సంఖ్యలను విడివిడిగా నమోదు చేయాలి.
ఏజెంట్ ఆధార్, పాన్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ సమర్పించాలి.
తాజా ఫోటో, మొబైల్ నంబర్, ఏజెంట్ కోడ్ ఇవ్వాలి.
సమర్పించిన బాండ్ల సంఖ్య రికార్డుల్లో నమోదు చేయబడుతుంది.

ముఖ్యమైన సూచనలు
అసలు బాండ్లను కేవలం పరిశీలన కోసం మాత్రమే చూపించాలి; అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదు.
కలర్ జిరాక్స్ కాపీలపై సంబంధిత వ్యక్తి సంతకం తప్పనిసరి.
బ్యాంక్ వివరాలు స్పష్టంగా ఉండాలి; బ్యాంకు ఖాతాకు మొబైల్ నంబర్ లింక్ అయి ఉండాలి.
ఏజెంట్ వివరాలు తెలియకపోతే దరఖాస్తులో తెలియదు / అందుబాటులో లేదు అని పేర్కొనవచ్చు.
పత్రాలు స్వీకరించిన అనంతరం సంబంధిత వ్యక్తులకు రసీదు అందజేస్తారు.

ధృవీకరణ కేంద్రం పనివేళలు
ప్రతి పని దినం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.
మండలాల వారీగా ప్రతిరోజు మొదటి 250 మంది డిపాజిటర్ల పత్రాలను మాత్రమే పరిశీలిస్తారు.

మండలాల వారీగా ధృవీకరణ తేదీల షెడ్యూల్

తేదీ	మండలం / డిపాజిటర్ల సంఖ్య
25112026	అల్లపల్లి (250)
26112026	అల్లపల్లి (9), అన్నపురెడ్డిపల్లి (241)
27112026	అన్నపురెడ్డిపల్లి (10), అశ్వాపురం (240)
28112026	అశ్వాపురం (250)
30112026	అశ్వాపురం (250)
01122026	అశ్వాపురం (250)
02122026	అశ్వాపురం (250)
03122026	అశ్వాపురం (16), అశ్వారావుపేట (234)
04122026	అశ్వారావుపేట (250)
05122026	అశ్వారావుపేట (70), భద్రాచలం (180)
07122026	భద్రాచలం (250)
08122026	భద్రాచలం (250)
09122026	భద్రాచలం (250)
10122026	భద్రాచలం (250)
11122026	భద్రాచలం (250)
14122026	భద్రాచలం (250)
15122026	భద్రాచలం (250)
16122026	భద్రాచలం (250)
17122026	భద్రాచలం (250)
18122026	భద్రాచలం (5), బూర్గంపహాడ్ (245)
19122026	బూర్గంపహాడ్ (250)
21122026	బూర్గంపహాడ్ (250)
22122026	బూర్గంపహాడ్ (250)
23122026	బూర్గంపహాడ్ (250)
24122026	బూర్గంపహాడ్ (250)
28122026	బూర్గంపహాడ్ (196), చంద్రుగొండ (54)
29122026	చంద్రుగొండ (250)
30122026	చంద్రుగొండ (250)
31122026	చంద్రుగొండ (250)
01012027	చంద్రుగొండ (221), చర్ల (29)
02012027	చర్ల (250)
04012027	చర్ల (250)
05012027	చర్ల (250)
06012027	చర్ల (250)
07012027	చర్ల (250)
08012027	చర్ల (207), చుంచుపల్లి (43)
11012027	చుంచుపల్లి (217), దమ్మపేట (33)
12012027	దమ్మపేట (250)
13012027	దమ్మపేట (250)
16012027	దమ్మపేట (250)
18012027	దమ్మపేట (112), దుమ్ముగూడెం (138)
19012027	దుమ్ముగూడెం (250)
20012027	దుమ్ముగూడెం (250)
21012027	దుమ్ముగూడెం (250)
22012027	దుమ్ముగూడెం (250)
23012027	దుమ్ముగూడెం (30), గుండాల (220)
25012027	గుండాల (250)
27012027	గుండాల (29), జూలూరుపాడు (221)
28012027	జూలూరుపాడు (250)
29012027	జూలూరుపాడు (143), కరకగూడెం (107)
31012027	కరకగూడెం (151), కొత్తగూడెం (99)
01022027	కొత్తగూడెం (250)
02022027	కొత్తగూడెం (250)
03022027	కొత్తగూడెం (250)
04022027	కొత్తగూడెం (250)
05022027	కొత్తగూడెం (250)
06022027	కొత్తగూడెం (250)
08022027	కొత్తగూడెం (250)
09022027	కొత్తగూడెం (250)
10022027	కొత్తగూడెం (250)
11022027	కొత్తగూడెం (250)
12022027	కొత్తగూడెం (250)
15022027	కొత్తగూడెం (250)
16022027	కొత్తగూడెం (145), లక్ష్మీదేవిపల్లి (105)
17022027	లక్ష్మీదేవిపల్లి (177), మణుగూరు (73)
18022027	మణుగూరు (250)
19022027	మణుగూరు (250)
20022027	మణుగూరు (250)
22022027	మణుగూరు (250)
23022027	మణుగూరు (213), ములకలపల్లి (37)
24022027	ములకలపల్లి (250)
25022027	ములకలపల్లి (250)
26022027	ములకలపల్లి (250)
27022027	ములకలపల్లి (189), పాల్వంచ (61)
01032027	పాల్వంచ (250)
02032027	పాల్వంచ (250)
03032027	పాల్వంచ (250)
04032027	పాల్వంచ (250)
05032027	పాల్వంచ (250)
08032027	పాల్వంచ (250)
09032027	పాల్వంచ (250)
11032027	పాల్వంచ (250)
12032027	పాల్వంచ (250)
15032027	పాల్వంచ (109), పినపాక (141)
16032027	పినపాక (250)
17032027	పినపాక (250)
18032027	పినపాక (250)
19032027	పినపాక (250)
20032027	పినపాక (250)
24032027	పినపాక (185), సుజాతనగర్ (65)
25032027	సుజాతనగర్ (250)
27032027	సుజాతనగర్ (47), టేకులపల్లి (203)
29032027	టేకులపల్లి (250)
30032027	టేకులపల్లి (250)
31032027	టేకులపల్లి (250)
01042027	టేకులపల్లి (20), ఇల్లందు (230)
02042027	ఇల్లందు (250)
03042027	ఇల్లందు (250)
06042027	ఇల్లందు (250)
07042027	ఇల్లందు (250)
09042027	ఇల్లందు (138)

కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పరిధిలోని ఆగ్రిగోల్డ్ డిపాజిటర్లు, బాధితులు, ఏజెంట్లు తమకు కేటాయించిన తేదీలను గమనించి, అవసరమైన అసలు పత్రాలు, జిరాక్స్ కాపీలతో నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం ధృవీకరణ కేంద్రానికి హాజరై నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు.బాధితులు తమ మండలానికి కేటాయించిన తేదీనే కేంద్రానికి వెళ్లి పత్రాల ధృవీకరణ చేయించుకోవాలి.

పాల్వంచలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు

- **వధూవరులకు ఆశీర్వాదాలు.. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు**

పాల్వంచ, నవంబర్ 22 (భద్రాద్రిన్యూస్):



పాల్వంచ పట్టణ పరిధిలో ఆదివారం నిర్వహించిన పలు శుభకార్యాల్లో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

పాత పాల్వంచలో కాంగ్రెస్ నాయకులు పజ్జుల రాము, సృజనల మేనకోడలు, ముత్యాల రమణమూర్తి (లేటు), సరస్వతి దంపతుల కుమార్తె ఆకాంక్ష, నాగేంద్రబాబు వివాహానికి ముందు నిర్వహించిన పెళ్లికూతురు వేడుకలో కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొత్తగూడెం నివాసులు మారుతి మహేష్, మాలతి దంపతుల కుమార్తె మానస, ప్రశాంత్ వివాహ వేడుకలో కొత్వాల దంపతులు



పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



నెహ్రూ నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు బండి చిన్న వెంకటేశ్వర్లు మనుమరాలు, బండి వీర కిరణ్, రమాదేవి దంపతుల కుమార్తె వాహినిప్రియ ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.నవభారత్ కేసీఆర్ నగర్ నివాసులు ముత్యాల జయరాం, నాగమణి దంపతుల కుమారుడు వేణుమాధవ్, ఉదయభాను వివాహ వేడుకలోనూ కొత్వాల దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు యర్రం శెట్టి ముత్తయ్య, వై. వెంకటేశ్వరరావు, బూసి శ్రీను, యాటా నాని, బుల్లెట్ శ్రీను, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ బజార్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన భద్రాచలం సబ్ డివిజన్ పోలీసులు

మొదటిపేజీ తరువాయి

పాటించాలని పోలీసులు సూచించారు.
ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రహదారి భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును కాపాడుకోవాలని, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అలాగే సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఫేక్ కాల్స్, నకిలీ లింకులు, పెట్టుబడి మోసాలు, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులకు పాల్పడే వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దని, సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు.
రహదారి భద్రతలో భాగంగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలకు వివరించారు.
ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇలాంటి తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, నేరాల నియంత్రణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా పోలీసులు కోరారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు టీజిఎస్పీ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, భద్రాచలం సబ్ డివిజన్‌కు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









ప్రతి కుటుంబం ప్రగతికి ప్రభుత్వ పెద్దపీట..!

- **మారుమూల లింగాల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ**
- **ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచ్ మొగిలిపెల్లి రవీందర్ ముందడుగు**

తాడ్వాయి భద్రాద్రిన్యూస్,

అడవుల మధ్య నివసిస్తూ అభివృద్ధికి దూరంగా ఉన్న మారుమూల గ్రామాల ప్రజలకు తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిపెల్లి రవీందర్. ప్రతి ఇంట్లో సూర్యుడిలా వెలుగులు నింపాలనే సంకల్పంతో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఏ ఇంట్లో సమస్య ఉన్నా అక్కడికి వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తూ గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.లింగాల గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, భూములకు సంబంధించిన పత్రాల పంపిణీ వంటి సంక్షేమకార్యక్రమాలతో పాటు తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం,విద్యుత్,విద్యా బోధన వంటి మౌలిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ గ్రామాభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నారు.మారుమూల ప్రాంతంలో ఉన్నప్పటికీ ప్రతి గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి వాటి అమలుకు కృషి చేస్తున్నారు.మండల కేంద్రానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో,గుట్టలు, దట్టమైన అటవీ ప్రాంతం మధ్య ఉన్న లింగాల గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల్లో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.మారుమూల ప్రాంతమనే కారణంతో అభివృద్ధికి దూరంగా ఉండకూడదనే సంకల్పంతో సర్పంచ్ రవీందర్ ముందుకు సాగుతున్నారు. లింగాల గ్రామపంచాయతీ అభివృద్ధి, పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్, డీపీఓలు గ్రామపంచాయతీని సందర్శించి అభినందించగా,మంత్రి సీతక్క సైతం సర్పంచ్ కృషిని ప్రశంసించారు.అధికారుల ప్రశంసలు, ప్రజల ఆదరణతో గ్రామాభివృద్ధికి మరింత ఉత్సాహంగా కృషి చేస్తున్నారు.అడవిబిడ్డల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నింపుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో సాగుతున్న ఈ ప్రయత్నం లింగాల గ్రామపంచాయతీకి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తోంది.



లింగాల జగదీశ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ వసతి గృహానికి భూమిపూజ

జనగామ భద్రాద్రిన్యూస్

రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని హనుమత్ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వసతి గృహ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి ప్రదాత లింగాల జగదీశ్ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయ పూజారి బెలుగుని మఠం శివకుమార్ వేదమంత్రోచ్ఛారణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్, వార్డు సభ్యులు, దోరగొల్ల లక్ష్మమ్మ పర్వతాలు, నూనె ఉప్పలయ్య గ్రామస్థులు పుల్ల రవి, మోర్తల మహేందర్, పండుగ ఉప్పలయ్య,పబ్బ శేఖర్, దొరగోళ్ళ గట్టయ్య,జోగు శ్రీధర్,ఎండీ గౌస్, నల్ల నవీన్ గిరబోయిన సతీష్,కొండ అశోక్,పండుగ యాకన్న,గ్యార నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

